# సమాచార పౌర సంబంధాల శాఖ కార్యకలాపాలు, విధులు.

1. **పత్రికా క్లిప్పింగ్స్** :- జిల్లాకు సంబంధించి వివిధ వార్తా దినపత్రికలలో ప్రచురితమైన అనుకూల, ప్రతికూల వార్తలను శ్రీయుత జిల్లా కలెక్టరు వారికి ప్రెస్ క్లిప్పింగ్స్ రూపంలో ప్రతి రోజు ఉదయకాలంననే అందించుట. శ్రీయుత జిల్లా కలెక్టరు వారు సూచించిన ఆదేశాల క్లిప్పింగులను సంబంధిత అధికారులకు పంపి, సంబంధిత వార్తలపై అధికారుల నుండి రిజాయిండర్లను సేకరించి దినపత్రికలకు విడుదల చేయుట.

2. **పత్రికా ప్రకటనలు** :-జిల్లాలో ప్రముఖుల పర్యటనలను కవరేజ్ చేయుట, జిల్లా కలెక్టరు పాల్గొనెడి కార్యక్రమాలను ప్రెస్ కవరేజి చేసి ప్రెస్‌నోటును పత్రికలకు అందజేయుట. వివిధ ప్రభుత్వ కార్యక్రమాలకు పాత్రికేయులను తీసుకొని వెళ్లుట. మరియు ప్రముఖుల పర్యటనలను విలేకరులకు ముందస్తుగానే సమాచారం తెలియపర్చుట. జిల్లా కలెక్టరు వారి కార్యక్రమాలను అప్పటికప్పుడు ఫోను ద్వారా, ఎస్ యంఎస్ ద్వారా పాత్రికేయులకు సమాచారం అందించుట.

3. **ఛాయాచిత్ర ప్రదర్శన ఏర్పాటు** :- ప్రముఖుల పర్యటనల సందర్భంగా మరియు జాతీయ పర్వదినాలైన ఆగష్టు 15, జనవరి 26, నవంబరు 01 నిర్వహించు వేడుకల కార్యక్రమాలకు, ముఖ్యమైన పండుగలు, జాతరలు, ఉత్సవాలు, జరిగినప్పుడు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ఛాయాచిత్ర ప్రదర్శన ఏర్పాటు చేయుట.

4. **అక్రిడిటేషన్ల జారీ** :- శ్రీయుత జిల్లా కలెక్టరు అధ్యక్షతనగల జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమీటి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం పాత్రికేయులకు అక్రిడిటేషన్ సౌకర్యం కల్పించుట.

5. **పాత్రికేయుల సమావేశం** :- ప్రముఖులు జిల్లాలో పర్యటించినప్పుడు వారి సూచనల మేరకు పాత్రికేయులు సమావేశం ఏర్పాటు చేయుట, పత్రికా ప్రకటనలు విడుదల చేయుట. అదే విధంగా శ్రీయుత జిల్లా కలెక్టరు మరియు జిల్లా అధికారులు నిర్వహించు పాత్రికేయుల సమావేశంల గురించి పాత్రికేయులకు సమాచారం అందించుట వారినితీసుకొని హాజరగుట.

6. **సాంస్కృతిక కార్యక్రమాలు**:- జిల్లా సాంస్కృతిక వ్యవహారాల మండలి ఆధ్వర్యంలో జాతీయ పర్వదినాలైన భారత స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా, ప్రభుత్వం ఆదేశాలకనుగుణంగా ప్రత్యేకంగా సూచించిన పర్వదినాలలోను సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుట. మరియు ప్రభుత్వంచే గుర్తించబడిన కళాకారులచే ప్రదర్శనలు ఏర్పాటు చేయుట.

..2...

7. **వృద్ధ కళాకారుల పింఛన్లు:-** సంచాలకులు, సాంస్కృతిక వ్యవహారాల శాఖ, హైదరాబాదు వారి ఆదేశాలననుసరించి, జిల్లా కలెక్టరు మరియు అధ్యక్షులు జిల్లా సాంస్కృతిక వ్యవహారాల మండలి, అనంతపురం. వారి అనుమతితో అర్హులైన వృద్ధ కళాకారులకు సంబంధిత తహశీల్దార్ల ద్వారా మాసంనకు రూ. 500/- చొప్పున పంపిణీ చేయుట. ఫించను మంజూరు కొరకు వృద్ద కళాకారులు సమర్పించిన ధరఖాస్తులు పరిశీలించి శ్రీయుత జిల్లా ఇన్‌చార్జి మంత్రివర్యుల, జిల్లా కలెక్టరు వారి ఆమోద ఉత్తర్వుల అనంతరం శ్రీయుత సంచాలకులు, సాంస్కృతిక వ్యవహారాల శాఖ, హైదరాబాదు వారి సమర్పించడం జరుగుతుంది.

8. **ప్రభుత్వ ప్రచార సామాగ్రి :-** ప్రభుత్వం సరఫరా చేయు ప్రచార సామాగ్రిని మరియు ఆంధ్రప్రదేశ్ మాస పత్రికను ప్రముఖులకు, ప్రజలకు, అధికారులకు జాప్య ం లేకుండా పంపిణీ చేయుట. మరియు ప్రముఖ పండుగ దినాలకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులచే అందజేయు శుభాకాంక్షలను జిల్లాలోని ప్రముఖులకు ప్రజాప్రతినిధులకు, అధికారులకు, అందజేయుట.

9. **జాతీయ పర్వదినాలలో సందేశం రూపొందించుట :-** జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమాల పథకాల గురించి వివిధ జిల్లా అధికారుల నుండి నివేదికలు పొంది ఆగష్టు 15 భారత స్వాతంత్ర్య దినోత్సవం, నవంబరు 1 ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి మంత్రివర్యుల సందేశం రూపొందించుట, జనవరి 26 భారత గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా శ్రీయుత జిల్లా కలెక్టరు వారి సందేశం రూపొందించుట.

10. **ఫోటో కవరేజి:-** ప్రముఖుల పర్యటనలు, జిల్లా కలెక్టరు వారి సమావేశంలకు ఫోటోగ్రఫి చేయుట వివిధ దినపత్రికలకు సిడిలు విడుదల చేయుట.

11. **ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారం :-** ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలను గురించి ప్రజలకు అర్థమైయ్యే రీతిలో ఆటా-పాట కార్యక్రమం ద్వారా విస్తృత ప్రచారం కల్పించుట అలాగే బుర్రకథలు, హరికథలు, వీధినాటకం సాంప్రదాయ కళా ప్రదర్శన ద్వారా పథకాల ఉద్దేశ్యాలను ప్రజలకు చేరవేయుట, సాంస్కృతిక కళా బృందాలతో అవగాహన కలిగించుట.

12. **ప్రెస్ టూర్లు :-** జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల సహకారంతో ప్రభుత్వ సంక్షేమాల అభివృద్ధి పథకాలపై ప్రెస్ టూర్లు నిర్వహించుట.

13. **విజయగాథలు, కథాత్మక వ్యాసాలు మరియు ప్రజాస్పందనలుః-**
ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకొని లబ్ధిపొందిన గ్రామాలు, మండలం ప్రగతిని లేదా వ్యక్తి లేదా బృందం సాధించిన అభివృద్ధిని తెలుసుకొని సమగ్ర వివరాలతో విజయగాథను మరియు ప్రభుత్వ కార్యక్రమాలు, అభివృద్ధి పథకాలు, చారిత్రక విషయాలు, సంఘటనలు వంటి విషయాలపై సమగ్ర వివరాలను సేకరించి కథాత్మక వ్యాసాలు వ్రాసి ప్రభుత్వానికి పంపడం జరుగుతుంది. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల స్పందనలు సేకరించి అనుకూల, ప్రతికూల అంశాలతో కూడిన నివేదికను ప్రభుత్వానికి తెలియజేయడం.

14. **ఆంధ్రప్రదేశ్ మాస పత్రికః-** ఆంధ్రప్రదేశ్ మాస పత్రికకు చందాదారులను చేర్పించడం మరియు పంపిణీ గావించడం, పత్రిక కోసం కథలు, వ్యాసాలు వ్రాసి పంపడం.

15. **సెమినార్లు/వర్క్‌షాపులు ః-** ప్రభుత్వం సూచించిన అంశాలపై మేదావులు, విద్యావేతలు, రాజకీయ నాయకులు, పత్రిక ప్రతినిధులను భాగస్వామ్యాలను చేసి సమయానుకూలంగా సదస్సులు వర్క్‌షాపులు నిర్వహించడం.

16. **సమాచార కేంద్రం నిర్వహణః-** వివిధ దినపత్రికలను పాఠకులకు అందుబాటులో ఉంచడం.

17. **ప్రభుత్వ ప్రకటనల జారీ ః-** ప్రముఖుల పర్యటనలు, జాతీయ పర్వదినాలలో జిల్లా కలెక్టరు వారి సూచనలు అనుసరించి వార్తా పత్రికలకు ప్రభుత్వ ప్రకటనలు జారీ చేయుట.

18. **35 యం.యం.ఫిల్ముల ప్రదర్శన ః-** ప్రభుత్వం ద్వారా ఎప్పటికప్పుడు పంపిణీ కాబడు 35యం.యం ఫిల్ములను శ్రీయుత జిల్లా కలెక్టరు వారి అనుమతి ఉత్తర్వులను పొంది జిల్లాలోని సినిమా ధియేటర్లలో ప్రదర్శించనటుల చర్యలు గైకొనడం జరుగుతుంది.

జిల్లా పౌర సంబంధాల అధికారి
అనంతపురం.

# లక్ష్య సాధన --- ప్రగతి నివేదిక.

| క్రమ సంఖ్య | ప్రగతి అంశం | మాస వారి లక్ష్యం | సాధించినది. | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | 4/10 | 5/10 | 6/10 | 7/10 | 8/10 | 9/10 |
| 1. | పత్రికా క్లిప్పింగ్స్ | - | 240 | 260 | 210 | 230 | 420 | 290 |
| 2. | పత్రికా ప్రకటనలు | **50** | 135 | 160 | 195 | 216 | 182 | |
| 3. | ఛాయాచిత్ర ప్రదర్శనఏర్పాటు | **02** | 02 | 01 | 01 | 01 | 04 | 01 |
| 4. | పాత్రికేయుల సమావేశం | **04** | 04 | 05 | 04 | 04 | 04 | 04 |
| 5. | సాంస్కృతిక కార్యక్రమాలు | - | 04 | 02 | 03 | 01 | 03 | 01 |
| 6. | జాతీయ పర్వదినాలలో సందేశం రూపొందించుట | - | - | - | - | - | 01 | - |
| 7. | ఫోటో కవరేజి | **25** | 275 | 280 | 300 | 325 | 890 | 295 |
| 8. | ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారం (సాంప్రదాయ కళా బృందాలచే) | - | 04 | 03 | 05 | 04 | 06 | 02 |
| 9. | ప్రెస్‌టూర్లు | **04** | 01 | 01 | 01 | 01 | 01 | 01 |
| 10. | విజయగాథలు, కథాత్మక వ్యాసాలు మరియు ప్రజాస్పందనలు | **01**<br>**01**<br>**02** | 02<br>02<br>03 | 02<br>01<br>01 | 01<br>01<br>02 | 02<br>01<br>03 | 02<br>02<br>01 | 02<br>02<br>02 |
| 11. | ఆంధ్రప్రదేశ్ మాస పత్రిక | - | 06 | 08 | 10 | 05 | 04 | 06 |
| 12. | సెమినార్లు/వర్క్‌షాపులు | **02** | - | 01 | - | 01 | 01 | - |
| 13. | ప్రభుత్వ ప్రకటనల జారీ (శ్రీయుత జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు ) | - | 20 | 02 | 01 | 02 | 20 | - |
| 14. | 35యం.యం.ఫిల్ముల ప్రదర్శన | - | 28 | 21 | 28 | 21 | 16 | 16 |
| 15. | అక్రిడిటేషన్ల జారీ | 2010 సంవత్సరమునకు 1132 మంది పాత్రికేయులకు అక్రిడిటేషన్ల జారీ | | | | | | |
| 16. | వృద్ధ కళాకారుల పింఛన్లు | 557 వృద్ధ కళాకారుల పింఛన్లు గాను 403 మందికి పంపిణీ చేయడం జరుగుచున్నది. | | | | | | |
| 17 | ప్రభుత్వ ప్రచార సామాగ్రి | వివిధ రకాల ప్రభుత్వ ప్రచార సామగ్రి ఈ కార్యాలయంనకు 79,492 వాల్ పోస్టర్లు, కరపత్రాలు, బుక్‌లెట్స్ తదితర ప్రచార సామాగ్రి సరఫరా కాగా మొత్తం సామాగ్రి పంపిణీ చేయడం జరిగింది. | | | | | | |
| 18. | సమాచార కేంద్రం నిర్వహణ | ప్ర తి రోజు సగటున 30 మంది పాఠకులు సమాచార కేంద్రంను సందర్శించి వివిధ దినపత్రికలను, వార్త పత్రికలను పఠించడం జరుగుచున్నది. | | | | | | |

జిల్లా పౌర సంబంధాల అధికారి

అనంతపురం.